కథ

# బతుకును అమ్ముడు.. సావును కొనుడు..

నడ్మీ పెంటయ్య కాళ్లు నొత్తానయి గనీ.. పోదామని బయల్దేర్న జాగైతే ఇగ అత్తలేదు, అగ అత్తలేదు. గది డాంబర్ రోడ్డే ఐనా.. ఇర్గ గొట్టే ఎండ జేయవట్టి సిమెంట్ రోడ్డు వారెం తెల్లగా మెరుత్తంది. ఎర్రటి నిప్పుల కుంపటి లెక్క సర్ర సర్ర కాలుతందని.. శెప్పులు లేకుండ రోడ్డు పైన బలం వెట్టకుండా, ఆన్చీ ఆన్చకుండా బిర్ర బిర్ర నడుస్తున్న పెంటయ్య కాళ్లే శెప్తానయ్. పెంటయ్య బొత్తల ఓసర లేదు. ఎనకటోళ్లు కలో గంజో తాగి బతకచ్చు అంటే.. పెంటనికది కల్లు, గంజి లెక్క సమజ్ అయినట్టుంది. నిన్న మాపిటేల గౌడ్ బావ కాడ సోపతి గాడు లింగయ్యతోని నాల్గు లొట్ల కల్లు తాగి.. బొత్తల ఇరుకుటం అయ్యి ఇంటికాడ గంజి ఐతే తాగలేదు. కడుపుల ఆకలి జేయవట్టి కాళ్లు కాలుతానయని మల్ల మతచ్చింది పెంటనికి. గప్పుడు అనుకున్నడు.. శెప్పులు ఏమైనయని?

యాదికచ్చింది ఏందంటే.. నిన్న కల్లు తాగచ్చె తొవ్వల రాత్తిరైంది. రిమ్మల సక్కగ నజర్ లేక.. ఎవడో ఇంట్ల పాయఖానా లేని పోరడు నడితొవ్వల వోయిన పియ్యి తొక్కిండు. ఎనకటి తన రాజా బతుకు యాదికొచ్చి..

''ఇసొంటి శెప్పులు లచ్చ గొంట! రేపు పొద్దుగాల సర్కారోళ్లు పైసలే ఇయ్యవట్టే.. ఓ పాయఖానా కట్టుకుంటే ఏందీ? కట్టుకుంటమని ముగ్గువోసుడు, పోట్వలు దిగుడు, పైసలచ్చినంక కట్టుడు నడిమిట్ల బంజేషి.. గిట్ల బైటికచ్చి ఏర్గుడు.. ఈల్లకగ్గి తల్గా!'' అని సాపిచ్చుకుంటా.. శెప్పులు ఆడ్నే ఇసిరిండు. ఆల్లకగ్గి తల్గుడేమో గని.. గిప్పుడు పెంటని కాళ్లు, కడుపు అగ్గి తలిగినట్టే మండుతానయ్.

గిన్నన్ని నీళ్లయినా తాగుదమని జబ్బకు తలిగిచ్చుకున్న సింగరేణి సాక్స్ సుట్టిన ప్లాస్టిక్ బాటిల్ తీశి తాగవోయిండు. కానీ, అండ్ల నీళ్లు లెవ్వు. ముసల్ది ఉంటే గిట్ల బైటికి వోయినప్పుడు నీళ్ల బాటిల్ నింపి సాగనంపేది. కానీ, పెంటడు తాగి కొట్టిన దెబ్బలకు మంచానవడి..




రవితేజ సిరిపురం

96185 01503

'నమస్తే తెలంగాణ, ముల్కనూరు ప్రజాగ్రంథాలయం' సంయుక్తంగా నిర్వహించిన 'కథల పోటీ-2022'లో రూ.5 వేల బహుమతి పొందిన కథ.